

# శాడిస్ట్ 2001

రఘువీర్

గదంతా కటికచీకటి.

"పెదాలెక్కడ?" అడిగాడు అతడు.

ఇటు తిరిగి అతని నోటికి అందించింది.

రెండు నిమిషాల తర్వాత విడిపించుకుని ఆమె అడిగింది"మనం ఢిల్లీ ఎప్పుడు వెళ్లేది?"

"త్వరలోనే!"

"ఆ మాట ఎన్నిసార్లు చెబుతావు? హాయిగా కాపురం చేసుకుంటున్నదాన్ని చెడగొట్టి తీసుకొచ్చావ్!"

"ఈ హుక్కేంటి ఇంత బిగుతుగా..." అతని చేతులు ఆబగా కదులుతున్నాయి.

"నేనేమడిగాను, నువ్వేం చేస్తున్నావు? ఎంతసేపూ అదే యావా? ఛీ! ఛీ!"

"నీకు మాత్రం లేదూ? లేకపోతే ఇంత దూరం వచ్చేదానివా?"

"అదే నేను చేసిన పొరపాటు. ఇంతకీ నన్నేం చేయదలుచుకున్నావ్?" విసురుగా లేచిపోయింది ఆమె.

"ఇలాగే వేధిస్తే చంపేయదలుచుకున్నాను" సిగరెట్ వెలిగించి తాపీగా చెప్పాడు.

వైదేహికి ఏడుపు ఎగదన్నుకొచ్చింది. దేవతలా చూసుకునే భర్తను కాదని ఆడంబరాలతో, అతి ఖరీదైన సరదాలతో తనని మైమరపించిన జగ్గూతో రావడమే బుద్ధితక్కువైంది. హర్యానాలోని తన గ్రామం, అక్కడి అప్యాయతలూ గుర్తొచ్చాయి వైదేహికి. అక్కడి సర్పంచ్ ఇంటికి అతిథిగా వచ్చిన జగ్గూను చూసి సిన్మాఆక్టర్‌లా వున్నాడనుకుంది. చుట్టపుచూపుగా వచ్చి రెండు నెలలు మకాంపెట్టి వైదేహితోసహా చండీఘడ్ వచ్చేశాడు జగ్గూ.

ఏ అమ్మాయిని ఎక్కడ మీటాలో, ఎలా దారికి తేవాలో జగ్గూకు బాగా తెలుసు. ఒకసారి అతడి మోహంలో పడితే ఆ తర్వాత...

000

తళతళలాడుతున్న మారుతి వన్‌థౌజండ్ మెత్తగా వచ్చి పక్కన ఆగేసరికి సైరాబాను ఉలిక్కిపడింది.

విండో లోంచి తల బయటకు పెట్టి "ఎక్స్‌క్యూజ్ మీ, దిల్‌కుష్ అపార్ట్‌మెంట్‌కి దారెటో చెప్పగలరా?"అడిగాడు

కారు ఆసామీ.

ఆ అమ్మాయి చెప్పింది. నాలుగైదు సందులు తిరగాలనీ, లెఫ్ట్ అనీ, రైట్ అనీ తనకు తోచినవిధంగా అడ్రస్ చెప్పింది.

"సారీ మేడమ్, అంతా కన్‌ఫ్యూజింగ్‌గా వుంది. కాస్త చూపించకూడదూ, మళ్లీ మిమ్మల్నిక్కడే డ్రాప్ చేసేస్తాను!" అన్నాడు.

ఆ అమ్మాయి వెళ్లాల్సింది కూడా ఆ అపార్ట్‌మెంట్ సమీపానికే. అక్కడే ఆ పిల్ల ఇల్లు. మధ్యతరగతి పిల్ల. జీవితం చుట్టూ కలల కలువల మాలికలు. ఊహల నిండా మంత్రలోకపు మణిస్తంభాలు నిర్మించుకునే వయసామెది. అంతా ఫాంటసీ. జీవితం ఓ సుందరస్వప్నం.

అలాటి కారులో ప్రయాణించే అవకాశం అప్పటిదాకా రాలేదు. బహుశా ఇకపై రాకపోవచ్చు. ఒక్కసారి ఎక్కితే పోలా? చూడబోతే కారువాడు దొరబాబులా వున్నాడు. ఏం చేయడులెద్దూ! అని తనని తాను సమాధానపరుచుకుని ఠక్కున కారెక్కింది.

నిజానికి ఆమె ఇల్లు అతడికి తెలుసు. తానడిగిన అపార్ట్‌మెంటూ తెలుసు. వారంరోజుల బట్టి కాపేసి ప్లాన్డ్‌గా ఆమెను ట్రాప్ చేశాడు. ఆ సంగతి ఆమెకు తెలిసేదెలా? జగ్గూ ఏం చేసినా ఇలాగే చేస్తాడు, పర్‌ఫెక్ట్ ప్లాన్‌తో.

మధ్య ఓ చోట ఆపి కూల్‌డ్రింక్ ఇప్పించాడు. అటు తర్వాత ఆమెను సందు చివర దింపేసి తన 'అడ్రస్' ప్రకారం దిల్‌కుష్ వైపుగా దూసుకుపోయాడు. కారులో ఉన్నంతసేపూ ఆమెను ఏ మాత్రం తాకకుండా, చాలా సోఫిస్టికేటెడ్ గెశ్చర్ ప్రదర్శించాడు. చివరికి కార్ స్టీరియోలో సైతం భక్తి గజల్స్ మాత్రమే ఆమె వున్నంతవరకూ ప్లే చేశాడు. గమ్యం రాగానే ఆమెకు అతినమ్రతగా కృతజ్ఞత చెప్పాడు. వేసే ప్రతి అడుగూ ఎంతో జాగ్రత్తగా... పలికే ప్రతిమాటా ఎంతో వినయంగా... ఏ అమ్మాయిని ట్రాప్ చేయాలన్నా జగ్గూ ఓ పద్ధతి ప్రకారం వెడతాడు. ఆ అమ్మాయి తాలూకు అలవాట్లు, పరిసరాలు క్షుణ్ణంగా గమనిస్తాడు. ఆ తర్వాత స్కెచ్ గీస్తాడు. అవతలి మనిషి ఎంతో మొండి అయితే తప్ప అతడి ప్లాన్ ఏ నాడూ ఫెయిలవ్వదు. ఇప్పుడు కూడా! సరిగ్గా మూడురోజుల తర్వాత సైరాతో సహా అతడు చండీఘడ్‌లోని తన బెడ్‌రూమ్‌లో...

000

ఇరవై రోజుల వ్యవధిలో పదిమంది స్త్రీలు అదృశ్యమైపోయిన ఘటనలతో హర్యానా ఉడుకెత్తిపోయింది. హౌస్‌వైఫ్స్, కాలేజీ స్టూడెంట్లు, హైస్కూలు చిన్నారులు, హోమ్‌నీడ్ సర్వెంట్లు, టీచర్లు... అందరూ అందమైనవాళ్లే. అదే ఈ కేసులోని ఏకైకపాయింట్.

పోలీస్ కమీషనర్ బలరామ్‌సింగ్‌కు తల తిరిగిపోతోంది. హర్యానాలో అప్పటిదాకా ఈ టైప్ క్రైమ్ ఎలిమెంట్ ఎప్పుడూ చూడలేదు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ రాష్ట్రమంతా నిఘా వల పరిచింది. సీన్‌లోకి పోలీసులు ఎంటరైన తర్వాత అతివిచిత్రంగా పోలీస్ అఫీషియల్స్‌కి చెందిన బంధువుల్లో ఆడవాళ్లు మాయమైపోసాగారు. సరిగ్గా నెల తర్వాత అదృశ్యమైనవాళ్ల సంఖ్య 30కి చేరింది, రోజుకొకరు చొప్పున...

000

"పరమ నాన్సెన్సికల్ వ్యవహారంలా లేదూ? ఏమిటిదంతా? మానవత్వం బ్రతికినట్టా, చచ్చినట్టా? ఎత్తుకుపోయిన ఆడాళ్లంతా ఎక్కడ వున్నట్టు? ఒకవేళ చంపేసినా డెడ్‌బాడీలైనా దొరకాలిగా? ఏమిటో అంతా పాపం పెరిగిపోతోంది" అంటూ ఎదురుగా కూర్చున్న పెద్దమనిషితో బాధను వెళ్లగక్కాడు ధర్మవీర్.

డగ్లస్ మెమోరియల్ ఛారిటీ ట్రస్ట్‌కి ఆ ఏరియా ట్రస్టీ అతడు. ఎన్నో సంఘసేవాకార్యక్రమాలకు అతడిచ్చే విరాళాల మొత్తాలు చూస్తే కళ్లు తిరుగుతాయి ఎవరికైనా.

"అంతేలెండి లోకం! అలా మారిపోయింది. కొంపదీసి ఈ ఆడోళ్లనందరినీ ఆ దొంగవెధవలు అమ్మేయడం లేదుకదా?" అడిగాడు ధర్మవీర్ ముందు కూర్చున్న పెద్దమనిషి. కెమికల్స్ వ్యాపారి అతడు.

"అమ్మితే పోలీసులకు తెలియదూ? చావనివ్వండి, వాళ్ల పాపానికి వాళ్లే పోతారు!" అన్నాడు ధర్మవీర్. "అసలు సంగతేమిటంటే లాస్ట్ టైమ్ మీరిచ్చిన ఆసిడ్ పర్‌ఫెక్ట్‌గా వుంది. ఈ సారికూడా మరో ఆరుడ్రమ్ముల ఆసిడ్ కావాలి" అడిగాడు ధర్మవీర్.

"ఏం చేస్తున్నారు సార్ అంతా? తాగడం లేదు కదా?" ఫెల్లున నవ్వాడు కెమికల్స్ వ్యాపారి. "అంతంటే ఒక్కసారిగా దొరకదు. ఎనీ వే, ఢిల్లీ నుంచి తెప్పించే ఏర్పాటు చేస్తా లెండి!" అంటూ అతడు వెళ్లిపోయాడు.

మంది పెరిగితే మజ్జిగ పలచనవ్వచ్చు గానీ, శవాలు పెరిగి ఆసిడ్ పలచనైతే మాత్రం ప్రమాదం!

000

"నీకేం కాదు. నేనున్నాగా, ఆ స్కర్ట్ తీసేయమ్మా!" పదిహేనేళ్ల పిల్లతో ఆ పూట రాక్షసక్రీడ మొదలెట్టాడు జగ్గూ. "నిన్ను మీ ఇంటి దగ్గర దింపేస్తాను. నేను చెప్పినట్టు చేయమ్మా!" నమ్మకంగా అంటూ, చీకటిలో ఆమె చేతే ఆమె బట్టలు ఊడదీయించసాగాడు. "ఇలా చెయ్యకపోతే

## వదంతుల వల్ల లాభమా?



అవునంటూంది నేపాలీసుందరి మనీషాకోయిరాలా. ఇటీవల మనీష పెళ్లాడబోతున్నట్లుగా పేపర్లలో వచ్చిన వార్త ఆమెనే కుదిపేసిందట. తనకిక బాలీవుడ్‌లో స్థానం వుండదేమోనని భయపడిన మనీష, దాన్ని ఖండిస్తూ, తన నిర్మాతలందరితోనూ అది అబద్ధమని చెప్పింది. కానీ వాళ్లెవరూ నమ్మటం లేదు. కానీ ఆ దెబ్బతో మనీషకు బోలెడన్ని చిత్రాల్లో చేసే అవకాశాలు వచ్చాయట. అజయ్‌దేవగన్‌తో ఒకటీ, రామ్‌గోపాల్‌వర్మ చిత్రమొకటీ, సునీల్‌శెట్టితో మరోటీ చేసేందుకు అంగీకరించిందట. ఆమె కెరీర్‌కు ప్రస్తుతం ముఖ్యమైన మలుపైన 'లజ్జా' విడుదల కాబోతూంది. దాంతోపాటు 'మోక్ష్, అభయ్, రక్త్' చిత్రాలూ విడుదలకు సిద్ధంగా వున్నాయి. కనుక మరో రెండేళ్లదాకా మనీష పెళ్లి తలపెట్టడం లేదని కూడా చెప్పిందట. బోయ్‌ఫ్రెండ్ క్రిస్‌కెనోరాయ్‌తో రొమాన్సు మాత్రం జోరుగా సాగిస్తూందని జనం చెప్పుకుంటున్నారు.

ఎస్.

దయ్యాలు మన రక్తాన్ని పీల్చేస్తాయి!" అంటూ భయపెట్టాడు.

ఎదుటివారి నుంచి ప్రతిఘటన లేని సెక్స్ అంటే జగ్గూకు చాలా ఇష్టం. ఆ రకమైన గ్రౌండ్ ప్రిపేర్ చేయడానికి ఎంతో టైమ్ కావాలి. ఆ సమయాన్నే అతడు విరహం అనుకుంటాడు. జగ్గూ 'డిఫరెంట్ టైప్ ఆఫ్ సెక్స్ మానియాక్.'

అది అతడి ఉద్యోగం. కొందరి ఉద్యోగాలు విచిత్రంగా వుంటాయి. ప్రాణాంతకంగా వుంటాయి. జనంమీద మృత్యుమేఘాల్లా వుంటాయి. వేడెక్కించే సెక్స్ ఫిల్ముల్లా వుంటాయి.

000

"టెస్ట్ ప్రింట్స్ చూశాను. చాలా బాగున్నాయి. మొత్తం కన్‌సైన్మెంటు నలభైలక్షలు. ఆరు ప్రింట్లు ఇప్పటిదాకా అమ్మాం. మరో ఎనిమిది ప్రాసెస్‌లో వున్నాయి. డీల్ అంతా అయిపోయిన తర్వాత మిగిలింది కలెక్ట్ చేసుకో" అంటూ 500 రూపాయల కట్టలు కట్టిన పార్సెల్ ముందుకు తోశాడు ధర్మవీర్.

"మనీ గురించి కాదు ప్రోబ్లమ్. షూటింగ్ తర్వాత వాళ్లందరినీ ఏం చేస్తున్నారు?" అని అడిగాడు జగ్గూ.

"అవన్నీ నీకనవసరం కదా!" చల్లగా నవ్వుతూ అన్నాడు ధర్మవీర్.

"లేపేస్తే లేపేయండి, తప్పు లేదు. శవాలు దొరికితే నేనైపోతాను. మీకేం, పెద్దమనుషులు!" అన్నాడు జగ్గూ.

"సరే. అంత అనుమానం వుంటే ఈవెనింగ్ రా. మంచి 'షో' చూద్దూ గానీ" ఆహ్వానించాడు ధర్మవీర్.

ఆ సాయంత్రం చండీఘడ్‌లోని ఓ మారుమూల ఏరియాలో జనావాసాలు తక్కువుండే 'చౌకీలేన్'లోని ఓ ఇంట్లో కళ్లారా మారణహోమాన్ని చూసి జగ్గూ పరవశుడయ్యాడు. హత్య చేయడంలో కూడా ఇంత క్రియేటివిటీ వుంటుందా అని ఆశ్చర్యపోయాడు. ధర్మవీర్ మీద, నిజం చెప్పొద్దూ, అసూయ కూడా పడ్డాడు. "నేరమే లోకమైనవాళ్లకి అందులోనే స్వర్గం, నరకం, కెరీర్ సమస్తం కనిపిస్తాయి. ప్రమాణాలలో ఎదగకపోతే పర్‌ఫెక్ట్ క్రిమినల్ ఏ నాటికీ కాలేడు-పీటర్‌లా."

చండీఘడ్‌లోని అండర్ డ్రైనేజీ వాటర్‌వర్క్స్ చేసే ఒకతనికి ప్రమాదవశాత్తు ఒళ్లు బొబ్బలు రేగింది. వర్క్ స్పాట్‌లోని మాన్‌హోల్‌లోకి దిగినప్పుడు సంభవించింది ఆ ప్రమాదం. చౌకీలేన్ ఏరియాలోని చాలా మాన్‌హోల్స్ దగ్గర వర్కర్లు ఇలాగే గాయపడ్డారు. వాటర్ శాంప్లింగ్ తీసి చూస్తే 'ఆసిడ్ కంటెంట్' బయటపడింది. విషయం పైవరకూ వెళ్లింది.

పారిశ్రామికప్రయోజనాలకు మాత్రమే వాడే కాన్సన్‌ట్రేటెడ్ సల్ఫ్యూరిక్ ఆసిడ్ ఏ పరిశ్రమలూ లేని చౌకీలేన్‌లో అంత పరిమాణంలో ప్రత్యక్షం కావడంపై దర్యాప్తు ప్రారంభమైంది.

సరిగ్గా మూడురోజుల తర్వాత, చౌకీలేన్ లెఫ్ట్‌లోని ఓ డ్రెయిన్‌పైపు నల్లగా కాలివుండటం గమనించిన భద్రతాసిబ్బంది ఆ ఇంటిమీద దాడిచేశారు.

మానవచరిత్రలోనే అత్యంతహేయమనదగ్గ మారణకాండకు సాక్షులుగా అక్కడ వరసగా ఆసిడ్ డ్రమ్ములు ఒకటి... రెండు... మూడు... నాలుగు.

మొదట ఆసిడ్ కంటెంట్‌ని కనిపెట్టినప్పుడు ఆ ఏరియాలే ఏ బాంబుల తయారీకేంద్రమో మాత్రమే వుండొచ్చని ఊహించిన పోలీసులు, ఆ తర్వాత 'క్రైమ్ సీన్' చూసి దిగ్భ్రమ చెందారు.

శవాల తాలూకు తల వెంట్రుక కూడా ఆధారంగా లభించనీయని రీతిలో, వాటిని ఆసిడ్‌లో కరిగిస్తున్న తీరు సంచలనం సృష్టించింది.

ఎత్తుకుపోయిన అమ్మాయిలతో బ్లూ ఫిల్ములు తీయడం, మత్తులో వుంచి వారిని ఆటబొమ్మలు చేసి ఆడుకోవడం వంటి దుష్కృత్యాలకు పాల్పడ్డ ఆ కిరాతకుడు ధర్మవీరేనంటే ముందెవరూ నమ్మలేదు. ఆ ఇంట్లో దొరికిన టెస్ట్ ప్రింట్లూ, రఫ్ పాజిటివ్‌లూ, మామూలు ఇంట్లో అతి ఖరీదైన ఫోటోడెవలపర్లూ చూసిన తర్వాత, జరిగిన హింస సామాన్యమైనది కాదని తేలిపోయింది. ఓ సేవాసంస్థ ముసుగులో ధనసంపాదనకు బరితెగించిన ధర్మవీర్ దొరికిపోయాడు. అతడి అసిస్టెంట్‌గా దారుణకృత్యాలకు సహకరించిన జగ్గూ ఎటో ఎగిరిపోయాడు.

ధర్మవీర్ పోలీసుల విచారణలో జరిగినదంతా చెప్పాడు. సమారు 28 మందిని హత్య చేసినట్టూ, ఇద్దరిని ఇతరదేశాలకు అమ్మేసినట్టూ ఒప్పుకున్నాడు. దాదాపు నాలుగుకోట్ల రూపాయల ఖరీదు చేసే అతడి ఆస్తులను పోలీసులు పట్టుకున్నారు. ధర్మవీర్‌కు ఫీల్డ్ వర్కర్‌గా పని చేసిన జగ్గూ కోసం ముమ్మరంగా పోలీసు వేట సాగుతున్నది.

భీకరమైన ఈ హత్యాకాండకు పాల్పడ్డ ధర్మవీర్‌పై సినిమాలు తీయడానికి ప్రస్తుతం పెద్ద పోటీ జరుగుతున్నది. అదే జరిగితే మరెంతమంది ధర్మవీర్‌లు తయారవుతారో?

## బహుమతుల వీర ప్రేమికుడు

ఇంకెవరో కాదు, బాలీవుడ్ బాడీఖాన్ సల్మాన్‌ఖానే! ఎంత జనానికి కల్లబొల్లికబుర్లు చెప్పి జోకొడుతున్నా, సల్మాన్‌ఖాన్, ఐశ్వర్యారాయ్ ప్రేమైకజీవులుగానే చెలామణిలో వున్నారు. ఇతని ప్రేమలో పడి, ఐశ్ పాపం, తన కెరీర్‌ను కొంతవరకూ పాడుచేసుకుందని అంటారు. మొదట్లో అద్దాలమహల్‌ను కట్టిస్తానన్నాట్ట తన ప్రియురాలైన ఐశ్వర్య కోసం. కానీ ఎందుకో పాపం, ఐశ్ ఇంటివారు ఒప్పుకోకపోయేసరికి తగ్గాట్ట. అటు తరువాత, "ఈ సారి చూడు ఎలాంటి బహుమతి ఇస్తానో. చూసి నీకు చాలా ఆనందం కలుగుతుంది" అని గతంలో చెప్పాట్ట సల్లూ. ఎర్రని మెర్సిడిస్‌బెంజ్ కారును పుట్టినరోజు కానుకగా ఇచ్చాట్ట. దాంతో మురిసిపోయిన ఐశ్, అందులో అతనితోపాటు ఊరంతా తిరిగిందట. అంతే కాదు, ఓ పంచతారల హోటల్లో పార్టీ చేసుకున్నార్ట ఇద్దరూను. ఆ కారులో తరచూ తిరగటమే కాకుండా, ఎవరూ చూడకుండా చాటుగా ముద్దులు కూడా పెట్టుకుంటుందట కారును. అలా తన ప్రేమను వ్యక్తీకరిస్తున్నట్లుంది!



ఎన్.